రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


సిద్దిపేటజోన్: జెండాకు వందనం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, తదితరులు


గజ్వేల్: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి


సిద్దిపేటకమాన్: జెండాకు వందనం చేస్తున్న సీపీ శ్వేత


మిరుదొడ్డి(దుబ్బాక): జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ ఉదయశ్రీ

జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ కుల సంఘాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రముఖుల వేషధారణతో అందరినీ ఆకర్షించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశానిర్దేశం చేశారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితమే గణతంత్ర దినోత్సవమని వారిని ఎప్పుడు స్మరిస్తుండాలని సూచించారు.


గజ్వేల్: జెండాకు గౌరవ వందనం చేస్తున్న 'గడా' ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, తదితరులు


కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద..


సిద్దిపేటజోన్: సిద్దిపేట మార్కెట్ కమిటీ కార్యాలయంలో..


మర్కూక్(గజ్వేల్): ఎంపీడీఓ కార్యాలయంలో..


దుబ్బాకటౌన్: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు


కోహెడ(హుస్నాబాద్): మహనీయుల వేషధారణలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు


అక్కన్నపేట(హుస్నాబాద్): తహసీల్దార్ కార్యాలయం ఎదుట..


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): బీజేపీ జిల్లా కార్యాలయంలో..


ములుగు(గజ్వేల్): జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


సిద్దిపేటజోన్: సుడా కార్యాలయంలో..


హుస్నాబాద్: మున్సిపల్ కార్యాలయంలో..


హుస్నాబాద్‌రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో..


చేర్యాల(సిద్దిపేట): జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఆరీఫా

క్లుప్తంగా

ప్రతీ జెండా పండగకు మల్లన్న ప్రసాదం

ఆలయ చైర్మన్ గీస భిక్షపతి

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని అన్ని పాఠశాలలకు ప్రతీ జెండా పండగకు కొమురవెల్లి మల్లికార్జునస్వామి ప్రసాదాన్ని విద్యార్థులకు అందిస్తామని ఆలయ చైర్మన్ గీస భిక్షపతి అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువన్నపేట పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతీ జెండా పండగకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు మల్లికార్జునస్వామి లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందిస్తామని తెలిపారు. మండలంలో మొత్తం విద్యార్థులు 1800 మంది ఉండగా 2000 లడ్డూలను మండల విద్యాశాఖ అధికారికి అప్పగించామన్నారు. అనంతరం అక్షర జ్యోతి ఫౌండేషన్ వారు ర.15000ల విలువైన ఆటవస్తువులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, పాఠశాల హెచ్ఎం చంద్రయ్య, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యం


పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

చిన్నకోడూరు(సిద్దిపేట): ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతసాగర్ ఆలయ వార్షికోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చామకూర విజయలింగం, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలం మల్‌చెర్వుతండా గ్రామంలో హుస్నాబాద్ ముత్తూట్ ఫిన్‌కార్ప్స్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, ఇతర సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ముత్తూట్ ఫిన్‌కార్ప్స్ మేనేజర్ బాలకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ రాజమల్లు, పాఠశాల హెచ్ఎం శ్రీకాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జాటోతు రవీందర్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

తొగుట(దుబ్బాక): మండల కేంద్రంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన రామోళ్ల కర్ణాకర్ కుటుంబాన్ని సామాజిక సేవకుడు ముత్యాల రమేశ్ గురువారం పరామర్శించారు. చిన్న వయసులో గుండె పోటుకు గురవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, అనిల్, అరుణ్, భిక్షపతి, రాంచంద్రం పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు పూజలు

మిరుదొడ్డి(దుబ్బాక): రేణుకా ఎల్లమ్మ గౌడ కులస్తుల ఆర్థిక సేవా సహాయ నిధి ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాన్ని ప్రతినిధులు గురువారం నిర్వహించారు. మండల పరిధిలోని లింగుపల్లి మల్లుపల్లి శివారులో ఉన్న ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తుల ఆర్థిక సేవా సహాయ నిధి వ్యవస్థాపక అధ్యక్షుడు అన్నెబోయిన అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి గౌడ కుటుంబం ఆర్థికంగా స్థిరపడే విధంగా రేణుకామాత గౌడ కులస్తుల ఆర్థిక సహాయ నిధి తోడ్పాటును అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సహాయ నిధి జిల్లా డైరెక్టర్లు పంజాల బాల్‌నర్సాగౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సాగౌడ్, రామాగౌడ్, అంజాగౌడ్ పాల్గొన్నారు.

పాఠశాలలకు సామగ్రి అందజేత


పర్కిబండ ఉన్నత పాఠశాలలో బోర్డులను అందిస్తున్న దృశ్యం

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం పలువురు దాతలు పాఠశాలలకు అవసరమైన సామగ్రిని అందజేశారు. మండలంలోని కోనాయపల్లి(పీటీ) ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తన సొంత నిధులతో టీషర్ట్‌లను అందజేశారు. పర్కిబండ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బోర్డులు, సీలింగ్ ఫ్యాన్, స్టేషనరీ వస్తువులను గ్రామానికి చెందిన ఠాకూర్ లక్ష్మణ్‌సింగ్ తన సొంత నిధులతో అందజేశారు. కాళ్లకల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఆటవస్తువుల కోసం గ్రామ యువకుడు నేతికుంట విద్యాసాగర్ రూ. 4 వేలు నగదును పాఠశాలకు అందజేశారు. పలు గ్రామాల్లో దాతలు పాఠశాలకు వస్తువులను అందజేశారు.

వార్షికోత్సవానికి మహంకాళీ ఆలయం ముస్తాబు

- నేటి నుంచి ఆలయ వార్షికోత్సవాలు
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు


ముస్తాబైన ఆలయం

దుబ్బాకటౌన్: కోరిన భక్తులకు కోరినన్ని వరాలిచ్చే మహిమగల దేవతగా దుబ్బాక పట్టణంలో కొలువైన మహంకాళమ్మ ప్రసిద్ధి. పట్టణంలోని చీకోడ్ వెళ్లే బైపాస్ రోడ్డులో గత 6 ఏళ్ల క్రితం మహంకాళి ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారు. గ్రామ దేవతగా కొలుచుకుంటున్న మహంకాళీ ఆలయంలో షష్ఠమ వార్షికోత్సవానికి నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. పట్టణంలోని రెడ్డి సంఘాలు, మున్నూరుకాపు సంఘంతో పాటు ఇతర భక్తులు ఉత్సవాలు నిర్వహించనున్నారు. 27 ఉదయం 7 గంటలకు ఆలయంలో మహంకాళమ్మకు మహాభిషేకం శాకములతో అలంకరణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా ముందుగా గణపతిపూజ, పుణ్యాహవచనం, అమ్మవారికి పంచామృతాభిషేకం, అలంకరణ, ఉదయం 10 గంటల నుంచి సువాసినిలతో సామూహిక కుంకుమార్చన, అమ్మవారి మూలమంత్ర హవనం, పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ, అన్న దానం కార్యక్రమాలు ఉంటాయి. వేదపండితులు వేలేటి జయరామశర్మ, రామకృష్ణశర్మల ఆధ్వర్యంలో వైదిక నిర్వహణ జరుగుతుంది. ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు లతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు.

వైభవంగా వసంత పంచమి

- చదువులమ్మ ఒడిలో ఘనంగా అక్షర స్వీకారాల సందడి
- సరస్వతీమాత నామస్మరణతో మార్మోగిన ఆలయాలు


చిన్నకోడూరు(సిద్దిపేట): అనంతసాగర్ సరస్వతీ క్షేత్రంలో చిన్నారుల సామూహిక అక్షరాభ్యాసం


సంతోషీమాత ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న పండితులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వసంతపంచమి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషీమాత ఆలయం, షిరిడీ సాయిబాబా ఆలయంతో పాటుగా, ఇతర ఆలయాల్లో వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లోని సరస్వతీ అమ్మవారికి ఉదయం నుంచి అభిషేకాలు, సామూహిక కుంకుమపూజ, చిన్నారులకు అక్షరాభ్యాసం, పుష్పార్చన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు పంచ ప్రసాదాల వితరణ, పెన్నులు పంపిణీ చేశారు. స్థానిక సరస్వతీ శిశు మందిర్ సిద్దిపేటలో వసంత పంచమిని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భారీగా చిన్నారులు వారి తల్లిదండ్రులు అక్షర స్వీకారం చేయించారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు మండలం అనంతసాగర్ సరస్వతీ క్షేత్రం గురువారం భక్తులతో కిటకిటలాడింది. సరస్వతీ ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. క్షేత్రం వార్షికోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యాలు సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకుడు అష్టకాల నరసింహ్మారామశర్మ నేతృత్వంలో ఆలయ వార్షికోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. సరస్వతీ క్షేత్రం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.

కొండపాక(గజ్వేల్): మండలంలోని మర్పడ్గలో గల విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో గురువారం క్షేత్రం నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో విజయదుర్గా మాతకు పంచామృత ఫలరస సుగంధ ద్రవ్యాల అభిషేకం నిర్వహించారు. 108 లీటర్ల ఆవుపాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలతో వీణపాణిగా అలంకరించారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేశారు.


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): షిరిడీ సాయిబాబా ఆలయంలో భక్తుల సందడి


కొండపాక(గజ్వేల్): దుర్గామాత ఆలయంలో హారతీ తీసుకుంటున్న భక్తులు

షాదీఖానా నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు మత్తడి వద్ద షాదీఖానా నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత పరిశీలించారు. ఎల్లమ్మ చెరువు మత్తడి వద్ద సర్వే నంబర్ 266లో రూ.1కోటి నిధుల వ్యయంతో షాదీఖానా నిర్మించనున్నామని తెలిపారు. ఈ షాదీఖానా నిర్మాణ పనులు పూర్తయితే ముస్లింలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్ పాషా, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కో–ఆప్షన్ సభ్యుడు అయూబ్, జామా మసీద్ కమిటీ అధ్యక్షుడు భాషుమియా, ప్రధాన కార్యదర్శి ఎండీ హుస్సేన్, ఇంతియాజ్, రెహమాన్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని భరత్ నగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సిద్దిపేట పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ పండరీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భరత్‌నగర్, అంబిటస్‌స్కూల్, విక్టరీ టాకీస్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

అంబేడ్కర్ అనుసరించిన మార్గంలో నడవాలి


విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

అక్కన్నపేట(హుస్నాబాద్): ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ చూపిన మార్గంలో నడవాలని సర్పంచ్ జిల్లెల అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ భూపతి సుదేష్ణ అన్నారు. గురువారం అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అనుసరించి ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠ కమిటీ అధ్యక్షుడు బాల్‌రాజు, నాయకులు సాంబరాజు, శ్రీనివాస్, ప్రసాద్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎగరని జాతీయ జెండా

దుబ్బాక: దౌల్తాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం తహసీల్దార్ సుజాత ఆవిష్కరించిన జాతీయ జెండా ఎగురలేదు. జెండా ఎగురకుండానే జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం అది గమనించిన సిబ్బంది జాతీయ జెండాను కిందికి దించి సరి చేశారు.


తహసీల్దార్ కార్యాలయంలో ఎగరని జెండా

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు


బహుమతి అందిస్తున్న చక్రధర్‌గౌడ్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలో ఉగాది నాడు అగ్గిపెట్టె ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ అధినేత చక్రధర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నీలిమ గార్డెన్స్‌లో గురువారం జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల బహుమతుల పంపిణీ కార్యక్రమంలో చక్రధర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చక్రధర్‌గౌడ్ మాట్లాడుతూ.. సిద్దిపేటలో మహిళా సాధికారత కోసం కొత్తగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ కింద కోటి రూపాయలతో అగ్గిపెట్టె పరిశ్రమను నిర్మిస్తున్నట్లు తెలిపారు. 'అగ్గిపెట్టె మచ్చ' అనే పేరుతో అగ్గిపెట్టెల కుటీర పరిశ్రమ పనులు ఉగాది వరకు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ పరిశ్రమలో వందమంది మహిళలకు ఉద్యోగాల కల్పన చేయనున్నట్లు తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా వచ్చే లాభాలు 1200 తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన మహిళలతో 'అగ్గిపెట్టె మచ్చ' ఇండ్రస్టీకి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ముగ్గుల పోటీలో 10,000 మంది ఆన్‌లైన్‌లో పాల్గొనగా, 133 మందికి రూ.6,11,000 విలువగల బహుమతులు అందించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన కొక్కొండ లహరీకి మొదటి బహుమతిగా రూ.51,111, రెండో బహుమతిగా ఇద్దరు విజేతలకు గాను ఒక్కొక్కరికి గాను రూ.25,111, మూడో బహుమతి విజేతలకు గాను 10 మందికి గాను ఒక్కొక్కరికి రూ.11,111, నాలు గో స్థానంలో నిలిచిన ఇరవై మందికి గాను ఒక్కొక్కరికి గాను రూ.5,111 నగదు అందించారు. అదేవిధంగా వందమందికి గాను కాన్సొలేషన్ బహుమతులుగా వెండి భరిణిలను బహూకరించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

మద్దూరు(హుస్నాబాద్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన ధర్మారం గ్రామానికి చెందిన ప్రవీణ్‌కు మంజూరైన రూ.40వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాకూబ్, ఇంద్రారెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రొజెక్టర్ల అందజేత


ప్రొజెక్టర్లను ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి, తదితరులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ముస్త్యాల ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పెడతల బాలమణిప్రతాప్‌రెడ్డి దంపతులు ఐదు ప్రొజెక్టర్లను అందజేశారు. బుధవారం వాటిని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు మెరుగైన ఆధునిక విద్య అందించేందుకు వీలుగా పాఠశాలలో ప్రొజెక్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రొజెక్టర్ల ఏర్పాటుకు అమెరికా తెలుగు అసోసియేషన్ నేవర్ విల్ ఇలినాయి అధ్యక్షుడు భువనేశ్ భుజాల, ఆట ఫౌండేషన్ కమిటీ చైర్మన్ విజయ్ గంగులలు 1500 డాలర్లు అందించారని, తమ వంతుగా మరో 1500 డాలర్లు కలిపి మొత్తం 3వేల డాలర్లు (2,40,000)ల ఇండియా కరెన్సీతో 5వ తరగతి గదుల్లో రూ.2లక్షల విలువైన ప్రొజెక్టర్లు, రూ.40వేలతో లైబ్రరీ ఏర్పాటుకు అవసరమైన పుస్తకాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. వాటిని ఘనతంత్ర దినోత్సవం రోజు ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, ఎంపీటీసీ ఖమర్‌సుల్తానా, ఉపసర్పంచ్ రవితేజ, ఎస్ఎంసీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.